Ref. No.: NCCL/ Regulation 47/2025-26
Date : February 6, 2026

National Stock Exchange of India Ltd
Exchange Plaza, C-1, Block G
Bandra – Kurla Complex
Bandra (E)
Mumbai - 400 051
Symbol: NCC

BSE Limited
Phiroze Jeejeebhoy Towers
Dalal Street,
Fort
Mumbai – 400 001
Code: 500294

Dear Sir,

Sub: Submission of Newspaper publications for the Un-Audited Financial Results of the Company for the Quarter and Nine months period ended December 31, 2025

In compliance with Regulation 47 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, we are herewith forwarding Newspaper publications dated February 6, 2026, for the Un-Audited Financial Results (Standalone and Consolidated) for the Quarter and Nine months period ended December 31, 2025, as published in Business Line (English), Sakshi (Telugu) and Vijayakranthi (Telugu).

We request you to please take the above on record.

Thanking you

Yours faithfully,
For NCC Limited

Sisir K Mishra
Company Secretary

NCC Limited
NCC
Hyderabad

Encl: As above

NCC Limited
NCC House, Madhapur, Hyderabad 500 081 Telangana **T** +91 40 2326 8888 **F** +91 40 2312 5555 **E** info@nccltd.in
W ncclimited.com **CIN:** L72200TG1990PLC011146

'I had concrete info that Cong MPs could carry out an unexpected act: Om Birla

SPEAKER'S ADVISE. To avert any untoward incident, I requested the Prime Minister not to come to the House, he says

Shishir Sinha
New Delhi

The Lok Sabha on Thursday passed a motion of thanks on the President's address, but without the customary reply by the Prime Minister.

Lok Sabha Speaker Om Birla later said that he had requested the Prime Minister not to attend the House, as he had "concrete information that Congress MPs could carry out an unexpected act".



Lok Sabha Speaker Om Birla PTI

'AVERTED CHAOS'

"When the Prime Minister was to respond to the motion on the President's address, I had concrete information that Congress members could indulge in unforeseen acts. Had any incident occurred, it would have been unfortunate. To avert any incident, I requested the Prime Minister not to come to the House. By agreeing not to come to Lok Sabha, the Prime Minister averted unpleasant scenes," Om Birla said amid protests from opposition members.

After three unsuccessful attempts to resume proceedings, Birla adjourned the house following the passage of the motion through a voice vote.

The Speaker said the conduct of some members in his office on Wednesday was inappropriate and described it as "a black spot". "With sadness, I have to inform you that some members displayed behaviour in the House on Wednesday that had never been witnessed in its history," he said.

The Lok Sabha on Wednesday witnessed dramatic scenes as women opposition MPs rushed towards the Prime Minister's seat holding banners ahead of his scheduled speech, leading to the adjournment of proceedings for the day.

Modi was not present in the House, and BJP member PP Chaudhary was speaking on the Motion of Thanks on the President's Address when opposition members trooped into the Well of the House.

SHARP REBUTTAL

In a sharp response to Birla's remarks in the House, Congress leader Priyanka Gandhi Vadra alleged that Prime Minister Modi is "hiding behind" the Speaker and termed an "absolute lie" the claim that there was any plan to hurt Modi.

"The women MPs were standing in front of the Treasury Bench. So what? There is no question of anybody raising any hands on the Prime Minister or hurting him or any such thing. There is no question. So, it is absolutely wrong for anybody to say that there was any such plan. There was no such plan," Vadra said while talking to the media. She also said: "If you are going to allow your members to quote books, talk nonsense, the opposition benches are going to protest. I am sorry, the prime minister is hiding behind the Speaker. They are making the speaker say all this because yesterday he did not have the guts to come to the House," she said.

TN Cabinet clears ₹34,000 cr industrial investments, to create 55,000 jobs

Our Bureau
Chennai

The Tamil Nadu Cabinet on Thursday approved 15 industrial investment projects totalling ₹34,000 crore with the potential to generate over 55,000 jobs.

The approvals include Hyundai's expansion plans, said Industries Minister TRB Rajaa.

Briefing newspersons on the meeting chaired by Chief Minister MK Stalin, Rajaa said that projects will be coming in Chennai and across Tamil Nadu, including the southern districts.

The investments include advanced manufacturing of electronics by Kaynes Circuits India Pvt Ltd; automotive electronics components by Johnson Electric Pvt Ltd; footwear and sports shoes by Evervan Kothari Footwear Pvt Ltd, the makers of Adidas brands footwear; ship structure construction and shipbuilding by Chennai-based Radha Engineering Works (CREW) Group; electronic components by Yeemak Group; aerospace and defence components by Jeanuvs Group; and automotive components by Yazaki India Pvt Ltd are among the other projects, he said.

RAPID ROLL OUT

On the launch of the Tata's Jaguar Land Rover plant on Monday, in Ranipet, the minister said it would be the second major auto project - after VinFast - to come to Tamil Nadu.

The ₹9,000-crore JLR plant, spread over 470 acres, will initially assemble Range Rover's Evoque and Velar models.

For the JLR project, government officials were locked in a marriage hall in Ranipet for nearly a month, sitting there to complete land acquisition and convince Tata to invest.

The ground-breaking to vehicle roll-out is happening in under 15 months, he said.

For VinFast's e-vehicle manufacturing plant in Thoothukudi, land allocation happened within two months of the initiation of talks, he said.

Telcos owe govt ₹1.77 lakh cr in AGR dues till FY25

Press Trust of India
New Delhi

Telecom operators' total adjusted gross revenue payable to the government stood at over ₹1.77 lakh crore as of 2024-25, according to official data shared in Parliament.

The data shows that the total liability on debt-ridden Vodafone Idea (Vi) stands at ₹89,952 crore, Bharti Group ₹51,091 crore, Tata Group ₹20,426 crore, MTNL ₹14,462 crore, and Reliance Jio Infocomm ₹1,984 crore.

In the case of Vodafone Idea Ltd (VIL), the AGR dues pertaining to the period from FY07 to FY19 have been frozen at ₹87,695 crore, but are also subject to reassessment.

తెలంగాణ డీజీపీ నియామకంలో జాప్యం వద్దు

▶ మొదటి పేజీ తరువాయి

హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తూ యూపీఎస్సీ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీల ధర్మాసనం విచారించింది. యూపీఎస్సీ తరపు సీనియర్ న్యాయవాది నరేష్ కౌశిక్ వాదనలు వినిపిస్తూ.. 'తెలంగాణలో 2017లో మాజీ డీజీపీ అనురాగ్ శర్మ రిటైర్ అయ్యారు. అప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులర్ డీజీపీ కోసం ప్రతిపాదనలు పంపలేదు. సుదీర్ఘ కాలం తర్వాత 2025 ఏప్రిల్‌లో జాబితా పంపింది. ఇంత జాప్యం జరిగినందున, దీనిపై స్పష్టత కావాలి'అని చెప్పారు.

మరి రాష్ట్రం పరిస్థితి ఏంటి?

యూపీఎస్సీ వాదన విన్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూటిగా స్పందించారు. 'తెలంగాణ హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ మీరు పిటిషన్ వేశారు సరే.. ఒకవేళ మీ వాదనను అంగీకరించి హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇస్తే, తెలంగాణ రాష్ట్రం పరిస్థితి ఏంటి? అక్కడ యాక్టివ్ డీజీపీ లేకుండా పోతారు కదా? పిటిషన్ వేసే ముందు ఈ పరిణామం గురించి యూపీఎస్సీ ఎందుకు ఆలోచించలేదు?'అని నిలదీశారు. రాష్ట్రం మూడు నెలల గడువు పాటించనప్పుడే.. యూపీఎస్సీ ఎందుకు కోర్టు ధిక్కరణ పిటిషన్ వేయలేదని ధర్మాసనం ప్రశ్నించింది. అప్పుడు మౌనంగా ఉండి, ఇప్పుడు హైకోర్టు ఆదేశాలు ఇచ్చాక సాకులు చెప్పడం సరికాదని చెప్పింది. ప్రస్తుత పరిస్థితుల్లో నియామక ప్రక్రియను నిలిపివేస్తే అది పరోక్షంగా రాష్ట్ర ప్రభుత్వ జాప్యానికి సహకరించినట్లవుతుందని పేర్కొంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో రెగ్యులర్ డీజీపీలను నియమించకుండా, యాక్టింగ్ (ఇన్‌చార్జి) డీజీపీలతో పాలన సాగిస్తున్న విధానంపై సీజేఐ అసహనం వ్యక్తం చేశారు. 'రాష్ట్ర ప్రభుత్వాల వలలో మీరు (యూపీఎస్సీ) పడకండి. అసలు రాష్ట్రాలకు పూర్తిస్థాయి డీజీపీలు ఉండటం ఇష్టం లేదు. తమకు నచ్చినట్లుగా వ్యవహరించే, తమకు అనుకూలంగా ఉండే యాక్టింగ్ లేదా తాత్కాలిక డీజీపీలే వారికి కావాలి. అందుకే ఈ జాప్యమంతా' అని సీజేఐ వ్యాఖ్యానించారు.

యూపీఎస్సీకి కోర్టు ధిక్కరణ అస్త్రం

ప్రకాశ్ సింగ్ కేసులో ఇచ్చిన మార్గదర్శకాలను రాష్ట్రాలు ఉల్లంఘిస్తున్నాయని ధర్మాసనం పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాలు తమకు నచ్చిన అధికారులను కొనసాగించేందుకు నియామకాల్లో ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నాయని, దీనివల్ల అర్హత, మెరిట్ ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేసింది. డీజీపీ పదవీ విరమణకు ముందే రాష్ట్రాలు ప్రతిపాదనలు పంపాలని, ఒకవేళ రాష్ట్రాలు సకాలంలో స్పందించకపోయినా, జాప్యం చేసినా.. ఇకపై యూపీఎస్సీ నేరుగా సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేయొచ్చని స్పష్టం చేసింది. రాజకీయ ప్రాధాన్యతలతో కాకుండా.. అధికారుల సర్వీస్ రికార్డు, సీనియారిటీ, మెరిట్ ఆధారంగానే డీజీపీ ఎంపిక జరగాలని తేల్చిచెప్పింది.

మొయినాబాద్‌లో న్యాయవాది స్వప్న దారుణ హత్యను నిరసిస్తూ విధులు బహిష్కరించి హైకోర్టు ముందు గురువారం మధ్యాహ్నం ఆందోళన చేస్తున్న న్యాయవాదులు. చిత్రంలో హైకోర్టు అడ్వొకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ తదితరులు

క్లుప్తంగా...

దిగుబడి రాక.. అప్పులు తీరక..

• రైతు బలవన్మరణం

గంగాధర్

నేరడిగొండ: అధిక వర్షాల కారణంగా పంట దిగుబడి రాక పోవడం, చేసిన అప్పులు తీర్చే మార్గం లేక ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం బుగ్గారం (బీ) గ్రామంలో జరిగిన ఈ సంఘటనపై ఎస్‌ఐ ఇమ్రాన్ తెలిపిన వివరాలివి. గ్రామానికి చెందిన జాదవ్ గంగాధర్ (58) వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. అధిక వర్షాలకు పంట తీవ్రంగా దెబ్బతిని దిగుబడి రాలేదు. పెట్టుబడి కోసం బ్యాంకు, ప్రైవేటుగా చేసిన రూ.5 లక్షల అప్పు ఎలా తీర్చాలో తెలియక కొద్ది రోజులుగా ఆందోళన చెందుతున్నాడు. బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగు మందు తాగాడు. కుటుంబ సభ్యులు 108 వాహనంలో నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ గురువారం చనిపోయాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఎదురుకాల్పుల్లో మావోయిస్టు మృతి

... మావోయిస్టు మృతి చెందగా, మృతుడిని ఆవుపల్లి ఏరియా కమాండర్ ఉద్దమ్‌సింగ్‌గా గుర్తించారు. ఘటనాస్థలి నుంచి ఏకే 47 తుపాకీతో పాటు విప్లవ సాహిత్యం, ఇతర మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. తప్పించుకున్న మావోయిస్టుల కోసం కూంబింగ్ ముమ్మరం చేశారు.

ఉత్తీర్ణత సాధించలేనని..

• పదో తరగతి విద్యార్థిని బలవన్మరణం

తూప్రాన్: పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేనని మనస్తాపంతో ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం కోనాయిపల్లి(పీబీ)లో బుధవారం జరిగిన ఈ సంఘటనపై ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాలివి. గ్రామానికి చెందిన నర్ర విఠల్ రెండో కుమార్తె సుస్మిత (15) మల్కాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. మరో రెండు నెలల్లో జరగనున్న వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేనని.. చదివినా పాఠ్యాంశాలు జ్ఞాపకం ఉండటం లేదని నిత్యం కుటుంబ సభ్యులకు చెబుతూ బాధపడేది. ఈ క్రమంలో బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయినిగా వ్యవహరించింది. సాయంత్రం ఇంటికి వచ్చిన అనంతరం ఇంట్లో క్యాలెండర్‌పై 'నేను నా మృతదేహం కోసం ఎదురు చూస్తున్నాను. దురదృష్టం.. నేను దురదృష్టవంతురాలిని'.. అని రాసి ఇంటి పైన గదిలో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సాయంత్రం వ్యవసాయ పనుల నుంచి వచ్చిన తల్లిదండ్రులు కూతురి మృతదేహాన్ని చూసి బోరుమన్నారు.

రేవంత్‌పై కేసులో మీ వాదనేంటో చెప్పండి

• మొగుళ్లపల్లి, భూపాలపల్లి కేసులలో ఫిర్యాదుదారుకు హైకోర్టు నోటీసులు

... మేరకు మొగుళ్లపల్లి, భూపాలపల్లి పీఎస్‌లలో కేసు నమోదైంది. ... విచారణ వాయిదా వేశారు.

ఏప్రిల్-మేలో ఎస్ఐఆర్ షెడ్యూల్

• ఆలోగా అన్ని పోలింగ్ బూత్‌లకు ఏజెంట్లను నియమించాలి

• రాజకీయ పార్టీలకు సీఈఓ సి.సుదర్శన్‌రెడ్డి సూచన

సమావేశంలో మాట్లాడుతున్న సీఈఓ సుదర్శన్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: ప్రస్తుతం దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ కొనసాగుతోందని, తెలంగాణ సహా మిగతా రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టేందుకు ఏప్రిల్-మే మధ్య షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి.సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. కాగా, రాష్ట్రంలో ముందస్తు సన్నాహక పనులు ఇప్పటికే ప్రారంభించామన్నారు. ఎస్ఐఆర్ నిర్వహణకు సహకరించడానికి రాష్ట్రంలోని ప్రతి పోలింగ్ కేంద్రానికి కనీసం ఒక బూత్ స్థాయి ఏజెంట్ (బీఎల్ఏ)ను నియమించాలని ఆయన రాజకీయ పార్టీలను కోరారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం ఆయన తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీఎల్ఏలను సాధ్యమైనంతవరకు ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలోని స్థానికులనే ఎంపిక చేయాలని, వారు బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓ)తో సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ సమయంలో కచ్చితత్వం, పారదర్శకత, సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి పోలింగ్ బూత్‌కు కనీసం ఒక బీఎల్ఏ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎస్ఐఆర్ సన్నాహక చర్యల్లో భాగంగా, 2025 ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లను 2002 ఎస్ఐఆర్‌లో నమోదైన ఓటర్లతో అనుసంధానించేలా టేబుల్‌టాప్ మ్యాపింగ్ చేపట్టామన్నారు. క్షేత్ర స్థాయి మ్యాపింగ్ కొనసాగుతోందని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో నివాసాలను గుర్తించి ధ్రువీకరించేందుకు బీఎల్ఓలు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు.

పంచాయతీలకు తొలి విడతగా రూ.259 కోట్లు విడుదల

• మిగిలిన నిధులను వెంటనే విడుదల చేయాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి

సాక్షి, హైదరాబాద్: గ్రామాల అభివృద్ధికి కీలకమైన 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులకు అనుగుణంగా గ్రామ పంచాయతీలకు తొలి విడతగా రూ.259.36 కోట్లు విడుదలయ్యాయి. గ్రామ పంచాయతీ ఎన్నికల జాప్యంతో దాదాపు రెండేళ్లుగా నిధులు నిలిచిపోయాయి. 2024–25, 2025–26 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రానికి రావాల్సి ఉన్నప్పటికీ, పలు కారణాల వల్ల గత రెండేళ్లుగా నిలిచిపోయాయి. ఈ పరిస్థితుల్లో నిధుల విడుదల కోసం కేంద్ర మంత్రులు, పీఆర్ఆర్‌డీ ఉన్నతాధికారులకు రాష్ట్ర పీఆర్ శాఖ మంత్రి సీతక్క పలు మార్లు విజ్ఞప్తి చేశారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో పాటు ఇతర కేంద్ర పెద్దలను పలు దఫాలు ప్రత్యేకంగా సీతక్క కలిసి రాష్ట్ర పరిస్థితిని వివరించారు. గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులకు ఆటంకాలు ఎదురు కావడం, ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లి నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ మార్చి 31 లోపు నిధులు విడుదల కాకపోతే నిధులు శాశ్వతంగా రద్దు అయ్యే ప్రమాదం ఉండటంతో కేంద్రం నుంచి నిధుల కోసం ప్రయత్నాలు వేగవంతం చేశారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి ఎన్. శ్రీధర్, ఇతర అధికారులు కూడా ఎప్పటికప్పుడు కేంద్రంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి నిధుల విడుదలకు కృషి చేశారు. కాగా, 15వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం రాష్ట్రానికి మొత్తం రూ.3వేల కోట్ల దాకా రావాల్సి ఉంది. అందులో తొలి విడతగా రూ.259.36 కోట్లును విడుదల కాగా, మిగిలిన నిధులు కూడా దశలవారీగా విడుదల చేయాల్సి ఉంది. గ్రామ పంచాయతీలకు ఎంతో కీలకమైన నిధులు విడుదల కావడంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు.మిగిలిన పెండింగ్ నిధులను కూడా ఆలస్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సీతక్క విజ్ఞప్తి చేశారు.

మేడారంలో గ్యాంగ్ రేప్ అవాస్తవం

• జాతీయ మహిళా కమిషన్ ఎంక్వైరీ కమిటీ నిర్ధారణ

ములుగు: ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారం మహాజాతరలో బాలిక పై ఎలాంటి గ్యాంగ్ రేప్ జరగలేదని జాతీయ మహిళా కమిషన్ ఎంక్వైరీ కమిటీ ప్రాథమికంగా నిర్ధారించింది. మేడారం జాతరలో బాలికపై గ్యాంగ్ రేప్ ఆరోపణలపై స్పందించిన ఎంక్వైరీ కమిటీ, మహిళా కమిషన్ సభ్యురాలు డెలినా కంచన్ కట్టర్ ఆధ్వర్యంలో గురువారం విచారణ చేపట్టారు. ములుగు జిల్లా కేంద్రానికి చేరుకున్న కమిటీ బృందం కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ రాంనాథ్ కేకన్‌తో భేటీ అయ్యింది. అనంతరం మేడారం చేరుకొని గ్యాంగ్ రేప్ జరిగిందన్న పరిసరాలను పరిశీలించి ఆరా తీసింది. జాతరలో ఎలాంటి గ్యాంగ్ రేప్ జరగలేదని నిర్ధారించామని వారు తెలిపారు.

మార్చి 23 నుంచి పోలీస్ ఫుట్‌బాల్ చాంపియన్ షిప్: డీజీపీ

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ పోలీస్ శాఖ ఆతిథ్యమివ్వనున్న 74వ బీఎన్ మల్లిక్ మెమోరియల్ ఆలిండియా పోలీస్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ నిర్వహణపై డీజీపీ బి.శివధర్ రెడ్డి గురువారం తన కార్యాలయంలో సంబంధిత పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోటీల నిర్వహణ ఏర్పాట్ల వివరాలను ఈ సందర్భంగా పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ, మార్చి 23 నుంచి ఏప్రిల్ 5 వరకు హైదరాబాద్ వేదికగా ఈ మెగా టోర్నీ జరగనుందన్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్ర భద్రతా బలగాల నుంచి 53 జట్లు పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. మార్చి 23న జట్లన్నీ నగరానికి చేరుకుంటాయని, మార్చి 25న మధ్యాహ్నం 3 గంటలకు గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ప్రారంభ వేడుకలు నిర్వహిస్తామని డీజీపీ అన్నారు. సమీక్షలో తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, సైబరాబాద్ సీపీ ఎం.రమేష్, హైదరాబాద్ అడిషనల్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్, ఐజీ స్పోర్ట్స్ గజరావు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కొలువు రాలేదని..

• యువకుని బలవన్మరణం

కుమారస్వామి

వేలేరు: బీటెక్ పూర్తి చేసినా ప్రభుత్వ ఉద్యోగం రావడం లేదన్న మనస్తాపంతో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హనుమకొండ జిల్లా వేలేరు మండలం శోడాషపల్లి గ్రామంలో గురువారం జరిగిన ఈ సంఘటన ...

పిల్లలు దగ్గర ఉండటం లేదని..

• వృద్ధురాలి ఆత్మహత్య

చిలిపిచెడ్(నర్సాపూర్): పిల్లలు తన దగ్గర ఉండటం లేదని మనస్తాపం చెందిన ఒక వృద్ధురాలు మంజీరా నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ...

గ్రూప్–1 పరీక్షలన్నీ సక్రమమే!

- అవకతవకలు జరిగినట్టు ఆధారాల్లేవ్
- సీజేతో కూడిన ద్విసభ్య ధర్మాసనం వెల్లడి
- నియామకాలపై హైకోర్టు బెంచ్ కీలక తీర్పు
- సింగిల్ జడ్జి బెంచ్ తీర్పు కొట్టివేత
- 563 మంది అభ్యర్థులకు మార్గం సుగమం

హైదరాబాద్, ఫిబ్రవరి 5 : తెలంగాణ ప్రభుత్వం, టీజీపీఎస్సీ రాష్ట్ర హైకోర్టులో భారీ ఊరట లభించింది. గ్రూప్–1 మెయిన్స్ పరీక్ష విషయంలో ర్యాంకులు రద్దు చేస్తూ గతంలో సింగిల్ జడ్జి బెంచ్ తీర్పును హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ గురువారం కొట్టేసింది. 'గ్రూప్–1 పరీక్ష పారదర్శకంగానే జరిగింది. పరీక్షలో అవకతవకలు జరిగినట్లు ఆధారాల్లేవు. గ్రూప్–1 నియామకాలు సక్రమమే' అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్‌కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం తీర్పునిచ్చింది. మొత్తం 563 మంది అభ్యర్థులు ఇప్పటికే నియామక ఉత్తర్వులు అందుకున్న సంగతి తెలిసిందే. తాజా తీర్పుతో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఊరట లభించింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2024 అక్టోబర్ 21 నుంచి 27 వరకు గ్రూప్–1 మెయిన్స్ పరీక్ష నిర్వహించింది. అయితే, పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు చోటుచేసుకున్నాయని, దీనిపై న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ సిద్దిపేట శివనగర్‌కు చెందిన కే పరుశరాములుతోపాటు మరికొందరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్ జడ్జి, మార్చి 10న వెలువరించిన తుది మార్కుల జాబితా, మార్చి 30న ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ జాబితాను రద్దు చేశారు. అలాగే.. గ్రూప్–1 మెయిన్స్ అన్ని సమాధాన పత్రాలను తిరిగి మూల్యాంకనం చేసి ఫలితాలను ప్రకటించాలని టీజీపీఎస్సీని ఆదేశించారు. ఇది సాధ్యంకాని పక్షంలో మెయిన్స్ రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని సింగిల్ జడ్జి బెంచ్

తేల్చిచెప్పింది. అయితే, ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీతో పాటు గ్రూప్–1కు ఎంపికైన అభ్యర్థులు మళ్లీ డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. దీంతో సీజే నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం ఈ పిటిషన్లంటినీ కలిపి విచారణ జరిపింది. టీజీపీఎస్సీ తరఫున అడ్వొకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరీక్షలు జరిగాయన్నారు. మూల్యాంకనంలో అవకతవకలు జరగకూడదన్న లక్ష్యంతో ఇద్దరి చేత మూల్యాంకనం చేయించారని తెలిపారు. పరీక్ష కేంద్రాల పెంపు, పరిపాలనాపరమైన సౌలభ్యం కోసం ప్రిలిమ్స్, మెయిన్స్‌కు హాల్‌టికెట్లను వేర్వేరుగా జారీచేసిందని చెప్పారు. పరీక్షల్లో కాపీయింగ్ జరిగిందని ఎలాంటి ఆరోపణలు లేవని వెల్లడించారు. అర్హత సాధించిన అభ్యర్థుల తరఫున సీనియర్ న్యాయవాది డీ ప్రకాశ్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, పరీక్షల్లో అర్హత సాధించలేని వారు కోర్టును ఆశ్రయించారన్నారు. రెండు హాల్‌టికెట్లు ఉంటాయని పరీక్షలకు ముందే వెల్లడించినా అప్పుడు అభ్యంతరం చెప్పకుండా, ఫలితాలు విడుదలయ్యాక పిటిషన్ వేయడం చెల్లదన్నారు.

హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు

తొలిరోజు మేడారం హుండీ ఆదాయం రూ.2.49 కోట్లు

- లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

మేడారం, ఫిబ్రవరి 5 (విజయక్రాంతి): మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా గద్దెల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని హనుమకొండలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణమండపంలో గురువారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు.500 మంది దేవాదాయ శాఖ ఉద్యోగులతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థలకు చెందిన ప్రతినిధులు లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. మొత్తం 828 హుండీల లెక్కింపులో భాగంగా మొదటి రోజు 125 హుండీలను తెరిచి నగదు లెక్కించగా 2కోట్ల 49 లక్షల 65 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు సమ్మక్క సారలమ్మ దేవాలయ ఈవో వీరస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. నగదు కాకుండా హుండీలో లభ్యమైన ఇతర కానుకలను భద్రపరిచినట్లు చెప్పారు. హుండీ లెక్కింపు పది రోజుల పాటు కొనసాగే అవకాశాలు ఉన్నాయి.

నెలకో స్కాం క్యాలెండర్

- బూతుల సీఎం రేవంత్‌రెడ్డి
- కేసీఆర్‌ను చూసి ఓర్వలేకనే విషం కక్కుతున్నాడు
- బీజేపీకి బహుమానంగా మహబూబ్‌నగర్ ఎంపీ సీటు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (విజయక్రాంతి) : జాబ్ క్యాలెండర్ ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్.. నెలకు ఒక స్కామ్‌తో స్కాం క్యాలెండర్ అమలు చేస్తున్నారని, పాలన గాలికొదిలి, జేబులు నింపుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి భాష సభ్య సమాజం అసహ్యించుకునేలా ఉందని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చిన జాతిపిత కేసీఆర్‌ను చూసి ఓర్వలేక రేవంత్ రెడ్డి విషం కక్కుతున్నారని అన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. సీఎం హోదాలో ఉండి రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న భాషను చూసి సభ్య సమాజం ఛీకొడుతోందని, రాజకీయాల్లో విలువలు కాపాడాల్సిన బాధ్యత ఉన్న వ్యక్తే ఇలా చిల్లర మాట లు మాట్లాడటం దారుణమన్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను నిజం చేసింది కేసీఆర్ అని, అందు కే తెలంగాణ సమాజం కేసీఆర్‌ను తెలంగాణ సాధించిన వ్యక్తిగా, ప్రజల ఆకాంక్షను నిజం చేసిన జాతిపి తగా పిలుచుకుంటారని స్పష్టం చేశారు. దీన్ని చూసి రేవంత్‌రెడ్డికి ఎందుకంత కడుపునొప్పి?, ఎందుకు నోరు పారేసుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రతి సీ ఎంకు ఆ రాష్ట్ర చరిత్రలో ఒక పేజీ ఉంటుందని, కానీ రేవంత్‌రెడ్డి మాత్రం తెలంగాణ చరిత్రలో బూ తుల ముఖ్యమంత్రిగా నిలిచిపోతారని విమర్శించారు.

రేవంత్‌రెడ్డి సీఎం కావడం ప్రజల దౌర్భాగ్యం

రెండున్నరేళ్ల రేవంత్‌రెడ్డి పాలనలో చేసింది గానీ, రాష్ట్రంలో తెచ్చిన మార్పు గానీ ఏమీ లేదని స్పష్టం చేశారు. తన పాలనపై తనకే సంతృప్తి లేక, తన చేతగానితనాన్ని, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి బూతు భాషను ఎంచుకున్నారన్నారు. నిరాశ, నిస్పృహల్లో కూరుకుపోయిన వ్యక్తిలా అదుపుతప్పి, ఆలో చనారహితంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి వ్యక్తి సీఎం కావడం తెలంగాణ ప్రజల దౌర్భాగ్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నెలకో స్కాం పక్కాగా అమలు..

రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు కానీ స్కాం క్యాలెండర్ మాత్రం ఇచ్చారని, ప్రతినెలా ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి, నెలకు ఒక స్కామ్ చేశారని విమర్శించారు. జనవరిలో సివిల్ సప్లైస్ స్కాం, ఫిబ్రవరిలో ఎన్టీపీసీ ఫ్లై యాష్ స్కాం, మార్చిలో సాండ్ స్కాం, ఏప్రిల్‌లో ఆర్టీసీ స్కాం, మేలో బామ్మర్దికిచ్చిన అమృత్ టెండర్ల స్కాం, జూన్‌లో ఫోర్త్ సిటీ స్కాం, జూలైలో లగచర్ల, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ల్యాండ్ స్కాం, ఆగస్టులో పీజీ మెడికల్ సీట్ల స్కాం, సెప్టెంబర్‌లో హిల్ట్ పాలసీ ఇండస్ట్రియల్ స్కాం, అక్టోబర్‌లో పవర్ స్కామ్, నవంబర్‌లో సింగరేణి స్కాం, డిసెంబర్‌లో ముఖ్యమంత్రి, కేవీఎస్ఆర్ స్కామ్ అని వివరించారు. ఆరు గ్యారెంటీలకు దిక్కులేదు కానీ, రేవంత్ రెడ్డి



పాలనలో నెలకు ఒక స్కామ్ మాత్రం పక్కాగా జరిగిందని, తన కుంభకో ణాల గురించి మేము ప్రశ్నిస్తే, వాటిని కప్పిపుచ్చుకోవడానికి తిట్ల దండ కం అందుకుంటారన్నారు. స్కీములు అడిగితే డైవర్షన్, హామీలడిగితే డైవర్షన్ అని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్, బీజేపీ మధ్య చీకటి ఒప్పందం

దావోస్ వెళ్లి వచ్చినా ఎన్ని పెట్టుబడులు తెచ్చారో, ఎన్ని ఉద్యోగాలు వస్తాయో రేవంత్‌రెడ్డి చెప్పలేదన్నారు. రేవంత్‌రెడ్డి తన కుర్చీని కాపాడుకోవడం కోసం బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకున్నారని, మహబూబ్‌నగర్ ఎంపీ సీటును బీజేపీకి బహుమానంగా ఇచ్చింది 'నువ్వే కదా రేవంత్ రెడ్డి?' అని నిలదీశారు. బీజేపీ జాతీయనేతలు వచ్చి ఆర్ఆర్ టాక్స్ అని అవినీతి గురించి మాట్లాడతారు తప్ప, ఎలాంటి ఎంక్వైరీ చేయరన్నారు. పొంగులేటి ఇంటిపై, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంటిపై ఐటీ, ఈడీ రైడ్లు జరిగితే ఆ వివరాలు ఎందుకు బయటకు రావడం లేదని, ఇది కాంగ్రెస్–బీజేపీల చీకటి ఒప్పందానికి నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు.

జాతిపిత ఎవరో ప్రజలకు తెలుసు

- హరీశ్‌రావుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కౌంటర్

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (విజయక్రాంతి) : బూతుపిత ఎవరో.. జాతిపిత ఎవరో తెలంగాణ ప్రజలకు తెలుసని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమాన్ని అడ్డం పెట్టుకుని, ఆ తర్వాత అధికార అహంకారంతో కేసీఆర్ మాట్లాడిన భాష బయటకు తీయమంటావా? అని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు. 'మీ మామకు జాతిపిత అని మీకు మీరు బిరుదు ప్రదానం చేస్తే తెలంగాణ ప్రజలు కూడా చప్పట్లు కొట్టాలా..?' అని ఆయన నిలదీశారు. మీ బండారాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక్కొక్కటి బయటపెడుతున్నారు. మామ మెప్పు కోసం హరీశ్‌రావు సీఎం రేవంత్‌రెడ్డిపైన నోరు పారేసుకుంటున్నాడు' అని మండిపడ్డారు.

పంచాయతీలకు 259 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

నిలిచిపోయాయి. దానితో గ్రామ పంచాయతీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. అయితే కేంద్ర పెద్దలకు రాష్ట్ర పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పలు దఫాల విజ్ఞప్తులు చేశారు. గ్రామ పంచాయతీల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మంత్రి సీతక్క ఢిల్లీలో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తోపాటు ఇతర కేంద్ర పెద్దలను పలు దఫాలు ప్రత్యేకంగా కలిసి రాష్ట్ర పరిస్థితిని వివరించారు. గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులకు ఆటంకాలు ఎదురు కావడం , ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లి నిధులు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అయితే, ఎన్నికలు పూర్తికాకపోవడం కారణంగా నిధుల విడుదల సాధ్యపడలేదు. ఎన్నికల అనంతరం నిధుల విడుదలకు మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపారు. మార్చి 31 లోపు నిధులు విడుదల కాకపోతే నిధులు శాశ్వతంగా రద్దు అయ్యే ప్రమాదం ఉండటంతో ప్రక్రియను వేగవంతం చేశారు. సంబంధిత శాఖ అధికారులతో పలుసార్లు సమీక్షలు నిర్వహించి నిధులు తీసుకువచ్చే దిశలో దిశా నిర్దేశం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తికావడంతో పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలంటూ మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాశారు. కేంద్ర శాఖలతో నిరంతర సంప్రదింపులు జరిపారు. అదే సమయంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్ శ్రీధర్, ఇతర అధికారులు కూడా నిరంతరంగా కేంద్రంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి నిధుల విడుదలకు కృషి చేశారు. ఈ ప్రయత్నాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల ప్రక్రియను ప్రారంభించింది.

మిగిలిన నిధులూ విడుదల చేయాలి..

15వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం రాష్ట్రానికి మొత్తం సుమారు రూ. 3,000 కోట్ల వరకు రావాల్సిఉంది. అందులో తొలి విడతగా రూ. 259.36 కోట్లను విడుదల చేయడం పట్ల గ్రామ పంచాయతీల్లో ఆశలు చిగురించాయి. మిగిలిన నిధులు కూడా దశలవారీగా విడుదల చేయాల్సిఉంది. గ్రామ పంచాయతీలకు ఎంతో కీలకమైన నిధులు విడుదల కావడంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధులతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని, అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. అదే సమయంలో మిగిలిన పెండింగ్ నిధులను కూడా ఆలస్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.

గెలిపిస్తే తిరుపతి దర్శనం చేయిస్తా

- కామారెడ్డిలో జనసేన పార్టీ అభ్యర్థి హామీ

కామారెడ్డి, ఫిబ్రవరి 5 (విజయక్రాంతి): మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కోసం అభ్యర్థులు ఓటర్లకు రకరకాల హామీలు ఇస్తున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 8వ వార్డులో పోటీ చేస్తు న్న జనసేన పార్టీ అభ్యర్థి లక్ష్మీనర్సాగౌడ్.. తనను గెలిపిస్తే సొంత డబ్బు లతో తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనం చేయిస్తానని తన వార్డులోని ప్రజలకు హామీ ఇచ్చారు. స్వతంత్ర అభ్యర్థి బ్యాట్ గుర్తు రావడంతో తన అనుచరులతో కలిసి ప్లాస్టిక్ బ్యాట్లు పట్టు కొని ప్రచారం చేస్తున్నారు.

NCC లిమిటెడ్

CIN: L72200TG1990PLC011146
రిజిస్టర్ ఆఫీస్: NCC హౌజ్, మాదాపూర్, హైదరాబాద్ -500081
Tel: 040-23268888, Fax: 040-23125555, E-mail: ho.secr@nccltd.in
www.ncclimited.com

త్రైమాసికం మరియు తొమ్మిది నెలల ముగింపు 31 డిసెంబర్, 2025 కొరకు అన్‌ఆడిటెడ్ స్టాండలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్ ఫలితాల సారాంశం

(రూ. కోట్లలో)

క్ర. సం.	వివరాలు	స్టాండలోన్ 31.12.2025 త్రైమాసిక ముగింపు	31.12.2025 తొమ్మిది నెలల ముగింపు	31.12.2024 త్రైమాసిక ముగింపు	కన్సాలిడేటెడ్ 31.12.2025 త్రైమాసిక ముగింపు	31.12.2025 తొమ్మిది నెలల ముగింపు	31.12.2024 త్రైమాసిక ముగింపు
		అడిట్ చేయని	అడిట్ చేయని	అడిట్ చేయని	అడిట్ చేయని	అడిట్ చేయని	అడిట్ చేయని
1	మొత్తం ఆదాయం	**4,082.27**	12,287.09	4,719.87	**4,900.43**	14,693.42	5,382.86
2	సదరు కాలానికి నికర లాభం (పన్నుకు ముందు, ఎక్సెప్షనల్ మరియు/లేదా ఎక్స్‌ట్రార్డినరీ ఐటమ్స్)	**141.61**	500.24	244.28	**213.43**	686.46	259.92
3	పన్నుకు ముందు కాలానికి నికర లాభం (ఎక్సెప్షనల్ మరియు / లేదా ఎక్స్‌ట్రార్డినరీ ఐటమ్స్ తర్వాత), అసోసియేట్స్ లాభాలు / (నష్టాలు) వాటా తర్వాత	**108.46**	467.09	244.28	**181.59**	658.57	270.03
4	పన్నుకు తరువాత కాలానికి నికర లాభం (ఎక్సెప్షనల్ మరియు/లేదా ఎక్స్‌ట్రార్డినరీ ఐటమ్స్ తర్వాత), అసోసియేట్స్ లాభాలు/ (నష్టాలు) వాటా తర్వాత	**82.01**	373.88	185.27	**135.22**	507.19	205.86
5	**ఆరోపితమునకు:**						
	కంపెనీ షేర్‌హోల్డర్లు				**122.46**	469.30	193.18
	నాన్-కంట్రోలింగ్ ఇంటరెస్ట్స్				**12.76**	37.89	12.68
6	సదరు కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (సదరు కాలం కొరకు కలిగి ఉన్న లాభం (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత))	**86.36**	377.54	184.52	**140.70**	512.41	205.46
7	చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ రూ.2/- ఒక షేర్‌కు)	**125.57**	125.57	125.57	**125.57**	125.57	125.57
8	ఒక షేరు కొరకు ఆర్జనలు (ఒక్కోదానికి రూ.2/-)						
	- బేసిక్	**1.30**	5.95	2.95	**1.95**	7.47	3.08
	- డైల్యూటెడ్	**1.30**	5.95	2.95	**1.95**	7.47	3.08

గమనికలు:

1. SEBI (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌తో ఫైల్ చేయబడిన త్రైమాసిక / తొమ్మిది నెలల ముగింపు స్టాండలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్ ఫలితాల సవివరమైన నమూనా యొక్క సారాంశం పైన ఇవ్వబడినది. త్రైమాసిక / తొమ్మిది నెలల ముగింపు స్టాండలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్ ఫలితాల పూర్తి నమూనా కంపెనీ వెబ్‌సైట్ (www.ncclimited.com) మరియు BSE (www.bseindia.com) మరియు NSE (www.nseindia.com) వెబ్‌సైట్స్‌లో లభిస్తాయి.
2. NCC లిమిటెడ్ (కంపెనీ) యొక్క అన్‌ఆడిటెడ్ ఫైనాన్షియల్ ఫలితాల యొక్క పై స్టేట్‌మెంట్ దిగువ దాని క్రింద జారీ చేయబడిన సంబంధిత రూల్స్‌తో చదువబడే కంపెనీస్ యాక్ట్, 2013 (''యాక్ట్'')లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ ('Ind AS')కు అనుగుణంగా రూపొందించబడింది, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) ద్వారా జారీచేయబడిన మార్గదర్శకాలు మరియు భారత దేశంలో సాధారణంగా అంగీకరించే ఇతర సూత్రాలు ఆడిట్ కమిటీ ద్వారా పునఃసమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు ఫిబ్రవరి 05, 2026న నిర్వహించిన వాటి సమావేశంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ద్వారా ఆమోదించబడినవి.
3. నవంబర్ 21, 2025 నుండి కొత్త లేబర్ కోడ్స్ ప్రవేశపెట్టడం ఫలితంగా, కంపెనీ/గ్రూప్ ఈ మార్పుల యొక్క ఆర్థిక ప్రభావాన్ని అంచనా వేసింది, [illegible] డిసెంబర్ 31, 2025తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి [illegible]
4. గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT), హైదరాబాద్ వారి జనవరి 30, 2026 నాటి ఉత్తర్వు ద్వారా ఆమోదించబడిన విలీన పథకం ప్రకారం, [illegible]

బోర్డు ఉత్తర్వు మేరకు, NCC లిమిటెడ్ తరపున
A.A.V. రంగరాజు
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: 05-02-2026